273) నాదనమక్రియ

ప॥ కల్లగాదు యిది నీవు గన్నపనే । చెల్లునీకే యిన్ను యును చిత్తగించరాదా ॥

చ॥ మొక్కిన నామొక్కులోనే మోహమెల్లా గానరాదా । చొక్కపు నామనసేమి సోదించేవు ।
యిక్కడనే భ్రమయించ యిదిగొంత వలెనా । తక్కరితనము నేర దయ జూడు మికను ॥

చ॥ యిచ్చిన కానుకలోనే యితవెల్లా దెలియదా । తచ్చి మాగుణములేమి తలపోసేవు ।
రచ్చబెట్టి నీవింత నీవు రవ్వసేయ వలెనా । మచ్చరమెఱగ నన్ను మన్నించుమికను ॥

చ॥ కూడిన నాకూటమిలో గుణమెల్ల గానరాదా । తోడనే మమ్మెంత నీవు తొరలించేవు ।
వేడుక మించితివి శ్రీవేంకటేశ నన్నునిట్టె । జాడ నలమేల్మంగను చనవులిమ్మికను ॥